# ఆనందమయమైన సంసారం

పాలకూర సీతాలత

ఇంద్రాణిది చిన్నప్పటి నుంచీ కూడా చాలా విచిత్రమైన మనస్తత్వం. అనుమానం మనిషి. అందులోనూ మగవాళ్ళంటే ఆ అనుమానం మరీ జాస్తి. మగవాడు అంటే ఒక మేడిపండు. వాడు చెప్పేవన్నీ అబద్ధాలే. చేసేవన్నీ పాడుపనులే. పైకి మాత్రం బుద్ధిమంతుడిలాగా కబుర్లు చెప్తాడు. ప్రపంచంలో వున్న చెడు అంతా మగవాడిలోనే వుంది. మంచితనం అన్నది ఏ కోశానా వుండదు. మగవాడిని నమ్మడం అంటే నాగుపామునునమ్మి దాన్ని పక్కలో చేర్చుకున్నట్లే...' ఇదీ ఆమె అభిప్రాయం.

ఆమెలో వున్న ఆ భావాన్ని సమర్థిస్తూ వాటికి నీరుపోసి, ఎరువువేసి మరీ పెంచింది ఆమె తల్లి ఐరావతమ్మ. భర్త చనిపోతే కూతుర్ని ఆడవాళ్ల కాలేజీలో చేర్పి చదివిస్తోంది. ఇంద్రాణి ఒక్కర్తే కూతురు కావడంతో ఆమెను అతిగారం చేసింది ఐరావతమ్మ. కొడుకులు లేరన్న చింత ఆమెకు లేదు.

ఇంద్రాణి పెళ్లి విషయం ఒక సమస్యగా తయారైంది ఐరావతమ్మకు. కట్నం ఇచ్చుకోలేక కాదు ఆ సమస్య. మగవాళ్లంటే వున్న అసహ్యం కారణంగా పెళ్ళి చేసుకోనని అంది ఇంద్రాణి. కూతురు పెళ్లి చేసుకోకపోతే తనకు మనవరాళ్లతో ఆడుకునే అవకాశం వుండదని అనుకున్న ఐరావతమ్మ కూతురుకి నచ్చచెప్పింది.

"పెళ్లి చేసుకుని ఆ మొగుడ్ని చెంగున కట్టుకో, వాడి మీద అధికారం చెలాయించు. అదే మన ఆడజాతికి గర్వకారణం" అంది కూతురుతో.

తల్లి ఎంతచెప్తే అంత ఇంద్రాణికి. అందుకే ఒప్పుకుంది.

ఐరావతమ్మకు మరొక సమస్య వచ్చింది. కుర్రవాడికి ఏ రకమైన దురలవాట్లూ ఉండరాదు. ఆ విషయం నిర్ణయించడం ఎలాగా? పెళ్లి చూపులకి వచ్చిన ప్రతి కుర్రవాడూ తనొక గొప్ప గుణవంతుడనని ఫోజు కొడతాడు కదా!

ఈ మధ్య ఇంద్రాణిని ఒక కుర్రవాడు చూసుకుని వెళ్లాడు. అతని పేరు నవీనమూర్తి. హైదరాబాద్‌లో ఏదో కంపెనీలో ఆఫీసరుగా పనిచేస్తున్నాడు. బుద్ధిమంతుడులాగే కన్పించాడు. పిల్లనచ్చినట్లు ఈ మధ్యే కబురుచేశారు కూడా. కానీ ఆ నవీన్‌మూర్తి గుణగణాలు తెలియకుండా అంగీకరించ దల్చుకోలేదు ఐరావతమ్మ. ఆ సమయంలో ఐరావతమ్మకు గుర్తువచ్చాడు భగవాన్లు.

భగవాన్లు ఎవరోకాదు... ఐరవతమ్మకు చెల్లెలి కొడుకు. వాడు కూడా హైదరాబాద్‌లోనే ఏదో ఉద్యోగం వెలగ బెడుతున్నాడు. కనుక నవీనమూర్తి వివరాలు అన్నీ ఇస్తూ ఆ కుర్రాడి గుణగణాలు ఎలాంటివో తెలియ చెయ్యమంటూ ఉత్తరం రాసింది భగవాన్లుకి. ఈ భగవాన్లు తమ మనిషే కనుక మోసం చెయ్యడని నమ్మకం వుంది ఐరావతమ్మకి.

"ఈ పని నామీదే పెట్టాలా..." అంటూ చిరాకు పడిపోయేడు భగవాన్లు.

ఆ తర్వాత ఆ కుర్రవాడి వివరాలు చూసి కాస్త సంతోషించాడు.

ఎందుకంటే ఆ నవీనమూర్తి ఎవరోకాదు... భగవాన్లుకి స్నేహితుడే.

వెంటనే నవీనమూర్తికి ఫోను చేశాడు.

"సాయంత్రం నిన్నొకసారి కలవాలి..."

"అలాగే" అన్నాడు నవీనమూర్తి.

ఆ సాయంత్రం నవీనమూర్తిని కలుసుకున్నాడు భగవాన్లు.

"ఆ మధ్య నువ్వు ఇంద్రాణి అనే అమ్మాయిని చూసుకుందుకు వెళ్లావు కదా..."

"అవును. ఆ విషయం నీకు చెప్పాలనుకుంటున్నాను. ఇంతలో నువ్వే అడిగావు. నీకు ఎలా తెల్సింది?"

కాలరు ఎగరేశాడు భగవాన్లు.

"నీకేమైనా కర్ణపిశాచి వుందా?" అడిగేడు నవీనమూర్తి.

"కర్ణపిశాచి లేదుగానీ ఒక చెల్లెలు పిశాచి వుంది. అదే ఇంద్రాణి."

ఇంద్రాణిని ఆ రకంగా 'పిశాచి' అన్నందుకు బాధపడ్డాడు నవీనమూర్తి.

"ఎందుకురా ఆ సుందరిని అలా అంటావు?... ఇంతకీ ఆమె నీకు చెల్లెలు అవుతుందా?" ఆశ్చర్యంగా అడిగేడు నవీనమూర్తి.

"అవును. నా కజిన్ సిస్టర్ ఆమె. నీ గుణగణాలు, మంచి చెడ్డలు ఎలాంటివో తెలుసుకొని ఉత్తరం రాయమంది మా పెద్దమ్మ. దాన్నిబట్టి నువ్వు నచ్చావోలేదో నిర్ణయిస్తారు. భగవాన్లు కొంచెం కోపంగా అన్నాడు.

"అంటే?"

"ఏమీ లేదు. ఆ తల్లీ కూతుళ్లిద్దరూ గొప్ప అనుమానం మనుషులు. నీకు ఏవైనా దురలవాట్లు ఉన్నాయా లేదా అన్నది తెలుసుకుని రాయమన్నారు."

"అది సహజమే కదా... అందుకు నువ్వు ఎందుకు వేడెక్కిపోతున్నావు?"

"అది సరే. నువ్వు ఇంద్రాణిని పెళ్లి చేసుకోవాలనుకుంటున్నావా?"

"అవునురా... ఆ అమ్మాయిలో ఏదో చెప్పలేని ఆకర్షణ వుంది. నిజం చెప్పాలంటే తొలి చూపులోనే ఆమె నన్ను ఆకట్టుకుంది. ఆమె కళ్లలోని మెరుపు, ఆ ముఖంలోని తళుకు నన్ను కట్టిపడేశాయి. పెళ్లి చేసుకుంటే ఆమెనే చేసుకుంటాను."

నవీనమూర్తి చాలా స్థిరంగా అన్నాడు. ఒక సిగరెట్ వెలిగించుకున్నాడు భగవాన్లు.

"సిగరెట్ కూడా తాగే అలవాటు నీకు లేదు. అన్నీ మంచి లక్షణాలే. కనుక ఆ విషయం రాస్తూ నిన్ను రికమండ్ చేస్తే పెద్దమ్మ ఈ పెళ్లికి ఒప్పుకుంటుంది... కానీ..."

"బాబ్బాబూ... ఆ పనిచేసి పుణ్యం కట్టుకో. ఈ పెళ్లి జరిగేలా చూడు" అంటూ ప్రాధేయపడ్డాడు నవీనమూర్తి.

"సరే... కానీ ఒక స్నేహితుడిగా నీకు ఒక వార్నింగ్ ఇయ్యాలనుకుంటున్నాను. ఆ అనుమానపు ఇంద్రాణిని కట్టుకుని నువ్వు సుఖపడలేవేమో! చీటికి మాటికి లక్ష రకాలుగా నిన్ను అనుమానిస్తుందని అన్పిస్తోంది నాకు. ఆ తర్వాత నువ్వు బాధపడితే అందులో నా బాధ్యత వుండదు. ఆమె నాకు వరుసకు చెల్లెలు అవుతుంది కానీ నా అభిప్రాయం మాత్రం నిర్మొహమాటంగా చెప్తున్నాను."

"ఛ... ఆమె అలాంటిది కాదురా. ఆమె దేవత. ఆమెలో స్వర్గాన్ని అందించగల సామర్థ్యం వుంది కానీ నరకాన్ని సృష్టించగల అమానుషత్వంలేదని నా మనసు చెప్తోంది" అన్నాడు నవీనమూర్తి.

భగవాన్లు ఆలోచిస్తూ వుండిపోయాడు. ఏ ఆధారంతో వీడు ఇంత నమ్మకంగా మాట్లడుతున్నాడు? ఆమె ప్రవర్తన తనకు బాగా తెలుసునని చెప్తుంటే ఎందుకు వినడు?

"ఒరేయ్... నా అదృష్టం నీ చేతిలో వుంది. ఈ సంబంధం కుదిరేలా చెయ్యరా" అంటూ గెడ్డం పుచ్చుకుని బ్రతిమాలాడు నవీనమూర్తి.

"అలాగే బ్రదర్... నీ ఇష్టం..." అన్నాడు భగవాన్లు.

ఆ సాయంత్రం ఇంటికి రాగానే పెద్దమ్మకు ఉత్తరం రాసేడు భగవాన్లు.

"ఈ నవీనమూర్తి ఉత్తముడు. చాలా మంచివాడు. సిగరెట్ అంటే పడదు. సరదాకు కిళ్లీకూడా

ఒకరోజు సాయంత్రం నవీనమూర్తి కాస్త ఆలస్యంగా... అంటే రాత్రి ఎనిమిది గంటలకు ఇల్లు చేరాడు. అతను పూర్తిగా లోపలకు రాకుండానే గుమ్మంలోనే అడిగింది ఇంద్రాణి— "ఎందుకింత ఆలస్యం అయిందండీ?"

చేసుకోడు. అలాంటి వాడు దొరకడం నిజంగా ఇంద్రాణి అదృష్టం. ఆమె ఏ జన్మలోనో చేసుకున్న పుణ్యం. అనవసరంగా బజార్ల వెంట తిరుగుతూ, మిత్రులతో సొల్లు కబుర్లు చెప్తూ కాలం గడపడు నవీనమూర్తి. ఆఫీసు అయిన తర్వాత ఇక ఇల్లే....'' ఇలా సాగింది ఉత్తరం.


ఐరావతమ్మ సంతోషించింది.

''పిల్లవాడు నమ్మదగినవాడేనట. పెళ్లి అయ్యాకా కూడా నీ చెప్పుచేతుల్లో వుండుకో. అతన్ని నీడలా వెంటాడు. అతనికి చెడిపోయే అవకాశం రానీకు. మాయదారి మగమనసు పాడుకావడానికి ఒక్క క్షణం చాలు. జాగ్రత్తగా వ్యవహరించు'' అంటూ కూతురికి ఉపదేశం చేసింది ఐరావతమ్మ.

కృష్ణుడి నోట్లోంచి 'గీత' వింటున్న అర్జునుడిలా తల ఊపింది ఇంద్రాణి.

మరో నాలుగు నెలలకు నవీనమూర్తి, ఇంద్రాణి దంపతులయ్యారు.

''నువ్వు దొరకడం నా అదృష్టం ఇంద్రాణీ...'' అన్నాడు నవీన్.



''కాదు నవీన్... నువ్వు భర్తకావడం నేను ఏ జన్మలోనో చేసుకున్న పుణ్యఫలం'' అంది ఇంద్రాణి.

* * *

ఒక నెల రోజులు ఎలాంటి విపరీతం జరగకుండా గడిచిపోయింది.

నవీన్ చాలా సంతోషంగా వున్నాడు. కోరుకున్న అమ్మాయిని భార్యగా చేసుకోగలగడం అందరికీ సాధ్యం కాదు.

ఒక రోజు సాయంత్రం నవీనమూర్తి కాస్త ఆలస్యంగా... అంటే రాత్రి ఎనిమిది గంటలకు ఇల్లు చేరాడు. అతను పూర్తిగా లోపలకు రాకుండానే గుమ్మంలోనే అడిగింది ఇంద్రాణి

''ఎందుకింత ఆలస్యం అయిందండీ?''

''మా ఆఫీసులో ఒక గుమాస్తాకు ప్రమోషన్ వచ్చింది. అందుకని పార్టీ ఇస్తే అదంతా పూర్తయ్యి వచ్చేసరికి ఈ వేళ అయ్యింది'' అన్నాడు నవీనమూర్తి సోఫాలో కూర్చుని బూట్లు విప్పుకుంటూ.

ఆమె ఆ రకంగా ప్రశ్నించడంతో కాస్త ఆశ్చర్యపోయాడు. ఆమె ముఖంలోకి చూశాడు.

''గుమాస్తా అంటే ఎవరు... ఆడా? మగా?'' అంటూ అనుమానంగా అడిగింది ఇంద్రాణి.

ఇంటికి రాగానే మంచినీళ్లు కూడా ఇయ్యకుండా ఆ గుమాస్తా ఆడా లేక మగా అంటూ ఇంద్రాణి ప్రశ్నించడంతో కాస్త చిరాకు కల్గింది నవీనమూర్తికి. అయినా బయట పడకుండా ''ఆడ...'' అంటూ నిజం చెప్పాడు.

ఇంద్రాణి ముఖం కాస్త చిన్నబోవడం అతను గమనించలేదు.

''ఆడవాళ్లతో ఎక్కువ పరిచయం పెంచుకోకండి. వీలైనంత దూరంగా వుండండి'' అంటూ సలహా ఇచ్చింది ఇంద్రాణి.

జవాబు చెప్పకుండా బట్టలు మార్చుకుని వచ్చాడు నవీనమూర్తి.

''కాస్త కాఫీ ఇయ్యి'' అన్నాడు.

కాఫీ తీసుకువచ్చి ఇస్తూ మరో ప్రశ్న వేసింది ఇంద్రాణి.

''మీ ఆఫీసులో ఎంతమంది ఆడవాళ్లు ఉన్నారండీ?''

ఎందుకిలా ప్రశ్నిస్తోంది? ఆమె ఏదో మామూలుగా అడుగుతోందని అనుకోబుద్ధి కావటంలేదు. ఆమె

గొంతులో ఏదో అపనమ్మకం ప్రతిధ్వనిస్తోంది.

"ఆ... పోనిద్దూ... ఎందరో వున్నార్లే" అన్నాడు తేలిగ్గా.

కానీ ఇంద్రాణి అంతతేలిగా విడిచి పెడుతుందా?

"అలాకాదు... మీరు చెప్పితీరాలి" అంది పంతంగా.

"ముప్పయిమంది..."

"ఆ. అందంగా వుంటారా" మరో ప్రశ్న.

"ఆ. అందంగా ఉంటారు అన్నాడు చిన్నగా నవ్వుకుంటూ. శ్రీరామచంద్రుడు లాంటి తన మీద అనుమానం పెంచుకుంటోంది ఇంద్రాణి.

"నా కంటేనా?" అంటూ మరో బాణం వదిలింది.

ఆమెను ఏడిపించాలని బుద్ధి పుట్టింది.

"ఆ... నీకంటే అందంగా వుండేవాళ్లు ఒక అరడజను మంది వున్నారు."

ఇంద్రాణి ముఖంలో రంగులు మారాయి.

"వాళ్లందరూ మీతో మాట్లాడతారా?"

"ఆ... నేను ఆఫీసర్ని. అందరికీ నాతో పని వుంటుంది. అందరూ మాట్లాడతారు."

"ఏం మాట్లాడుకుంటారు?"

ఇంద్రాణి గొంతు వణికింది. నెత్తిమీద నీళ్లకుండ పగలడమే తరువాయి లా వుంది.

"ఏమున్నాయి.... ఆఫీసు వ్యవహారాలు... ఫైళ్ల గురించి డిస్కషన్లు..."

ఆమెలో కొత్త భయం పుట్టింది. ఆడవాళ్లతో తిరుగుతూ వున్నప్పుడు ఏమైనా అవకతవకలు జరిగితే? వాళ్ల కొంగు పట్టుకుని ఆయన వదలలేని స్థితికి వస్తే? తన బతుకు ఎడారి అయిపోతే...

"ఏమండోయ్... మీకు ఇదే చెప్తున్నాను. వాళ్లతో మాట్లాడవద్దు" అంది.

"ఆఫీసులో పనిచేస్తున్నప్పుడు మాట్లాడకూడదంటే ఎలా కుదురుతుంది? ఆఫీసు వ్యవహారాలు నడిచేది ఎలా?" అంటూ ప్రశ్నించాడు నవీనమూర్తి.

ఆ సమయంలో ఇంద్రాణికి ఉద్యోగాలు చేసే ఆడవాళ్లమీద కోపం వచ్చింది. ఇంట్లో కూర్చుని వంట చేసుకొని తిని ఊరికే వుండకుండా సీతాకోక చిలుకల్లా అలంకరించుకుని పోజులు కొడుతూ ఆఫీసులకి వెళ్లి ఉద్యోగాలు వెయ్యడం ఎందుకో! ఆడవాళ్లకు ఉద్యోగాలు ఇయ్యకూడదని ప్రభుత్వం ఒక రూలు పెడితే బాగుండును!

"అవసరం వున్నంతవరకే మాట్లాడండి. హద్దులు మీరవద్దు. చనువు తీసుకోవద్దు. ఒక వేళ వాళ్లే చనువు తీసుకుంటే మీరు వాళ్లకు నచ్చ చెప్పండి."

కళ్లు విప్పార్చుకుని భార్యవంక చూశాడు నవీనమూర్తి. ఎంత ఘోరంగా ఆలోచిస్తోంది ఇంద్రాణి!

"అంతేకానీ వాళ్లతో కలిసి తిరిగి మీరు చెడిపోవద్దు" అంటూ సలహా ఇచ్చింది ఇంద్రాణి. భార్య ఆలోచనా సరళికి నవీనమూర్తి ఆశ్చర్యపోయాడు. ఏ ఆడదానికయినా ఇంట్లో వుండి భర్తతో గుట్టుగా సంసారం చేసుకోవాలనే వుంటుంది. ఏవో తప్పనిసరి పరిస్థితులు ప్రోత్సహిస్తే తప్ప బయటకు వచ్చి మగాడితో సమానంగా ఎందుకు ఉద్యోగం చేస్తుంది? అదీకాక ఒక ఆడది మగాడితో మాట్లాడినంత మాత్రాన్న హద్దులు మీరినట్లేనా?

-చనువు తీసుకుని ఆ ఆడది మీద పడిపోతుందా? తనగురించీ, సాటి ఆడదాని గురించీ కూడా ఎంత ఘోరంగా ఆలోచిస్తోంది ఇంద్రాణి!!

'ఇంద్రాణి ఎందుకలా ఆలోచిస్తోంది?' తనలో తాను ప్రశ్నించుకున్నాడు నవీనమూర్తి.

"ఎందుకేమిటోయ్... దానికి అన్నీ అనుమానాలే కదా" అన్నాడు భగవాన్లు.

నిజానికి భగవాన్లు అక్కడలేడు. ఆ మాటలు కూడా అతను అనలేదు. కానీ నవీనమూర్తి చెవులకి భగవాన్లు గొంతుతో ఆ మాటలు విన్పించాయి.

'తనకు అలా భగవాన్లు అంటున్నట్లు అన్పించింది...

అంతే అనుకున్నాడు నవీనమూర్తి — ఆ రాత్రి నవీనమూర్తి ఆమెను కౌగలించుకోబోతుంటే అతని చేతుల్ని విసిరికొట్టింది ఇంద్రాణి.

"నేను చెప్పిన దానికి మీరు ఏమీ జవాబు చెప్పలేదు" అంది కోపంగా.

అతను అంతా మర్చిపోయాడు అప్పటికే. "అందుకే ఏమిట"ని? అడిగేడు.

"ఆఫీసులో ఆడవాళ్లతో చనువుగా వుండొద్దని అన్నాను" అంది.

"సరే... నువ్వు చెప్పినట్లే చేస్తాను" అన్నాడు నవీనమూర్తి ఆ సమయంలో మరో మార్గం లేదుకనుక.



చావు

బస్సులో ఇద్దరు ప్రయాణికులు దెబ్బలాడుకుంటున్నారు.

"ఆ కిటికీ తలుపు తెరవకండి — ఆ గాలికి నేను చచ్చిపోతాను!"

"మూసి ఉంటే గాలి ఆడక నేను చచ్చిపోతాను!"

వారి బోరు భరించలేని మూడో ప్రయాణికుడు "ఒకసారి తెరిచి మూస్తే సరి. ఇద్దరూ చచ్చి వూరుకుంటారు!" అన్నాడు కోపంగా.

—జోకర్ (హైదరాబాద్)

ఆ తర్వాత పదిరోజులు గడిచిపోయాయి.

ఒక రోజు నవీనమూర్తి ఆఫీసులో వుండగా ఇంద్రాణి ఫోనుచేసింది. ఆ సమయంలో అతను తన ఛాంబర్‌లో కంపెనీ డైరెక్టరు వస్తే అతనితో మాట్లాడుతున్నాడు.

"నా కోసం ఎవరు ఫోన్ చేసినా తర్వాత చెయ్యమనండి" అన్నాడు అతను తన పెర్సనల్ సెక్రటరీతో.

ఇంద్రాణి చేసిన ఫోను ఆ పి.యస్. ఎత్తింది.

"నవీనమూర్తి గారితో మాట్లాడాలి" అంది ఇంద్రాణి.

"సారీ... తర్వాత ఫోను చెయ్యండి. ఆయన బిజీగా వున్నారు" అంది పి.ఎస్.

"నేను వారి భార్యను. ఎంత బిజీగా వున్నా నాతో మాట్లాడతారు. నేనని చెప్పండి" అంది ఇంద్రాణి పంతంగా.

"సారీ... మీరే కాదు... ఆ భగవంతుడు దిగివచ్చినా ఆయనకు మాట్లాడే తీరికలేదు. విషయం ఏమిటో నాకు చెప్పండి. నేను తర్వాత ఆయనకు చెప్తాను" అంది పి.ఎస్.

కోపంతో ఫోను పెట్టేసింది ఇంద్రాణి.

డైరెక్టరు వెళ్లిపోయాకా ఆ పి.ఎస్. చెప్పింది.

"మీ శ్రీమతిగారు ఫోనుచేశారు. మీరు బిజీగా వున్నారని అన్నాను. ఎవరితోనూ మాట్లాడవని మీరే అన్నారు కదా. అందుకే అలా చెప్పాను. ఆమెకు కోపం వచ్చినట్లుంది."

"మంచి పనిచేశారు. అంత అవసరమైన కబురు ఏదీ వుండదు లెండి. రోజుకు నాలుగుసార్లు ఫోను చేస్తుంది. వట్టి అనుమానం మనిషి. ఎదురుగా డైరెక్టరు కూర్చుంటే ఆమెతో ఏం మాట్లాడను? త్వరగా వస్తారా అనో, సినిమాకు వెళ్దామా అనో అడగటం తప్ప వేరే ముఖ్యమైన పనేం వుండదు లెండి" అన్నాడు నవీనమూర్తి.

ఆ సాయంత్రం నవీనమూర్తి ఇంటికి వెళ్లాకా కురుక్షేత్ర యుద్ధం జరిగింది.

"నా మొగుడుతో నేను మాట్లాడకుండా ఆదెవరండీ అడ్డం?"

పని





మర్దన

"బాగా తలనొప్పిగా ఉంది... ఏం చెయ్యాలి వదినా?" అడిగింది రాధని పొరుగింటి సుధ.

"నాకు తలనొప్పి వచ్చినపుడు, బాగా నూనె రాసి మర్దన చేస్తారు మా వారు... వెంటనే తగ్గిపోతుంది. నువ్వూ అలాగే చెయ్యి!" చెప్పింది రాధ.

"అలాగా! మరి మీవారు ఇంట్లో ఉన్నారా?" ఆత్రంగా అడిగింది సుధ.

—జోకర్ (హైదరాబాద్)

"నా సెక్రటరీ"

"ఆ సెక్రటరీ ఆడదని ఇంతకాలం నా దగ్గర ఎందుకు దాచారు?"

"అర్థం లేకుండా మాట్లాడకు. దాచడం ఏమిటి... ఆ అవసరం రాలేదు కనుక చెప్పలేదు. అంతే."

"ఆమెను వేరే చోట పోస్టుచేసి ఒక మగవాడ్ని మీ సెక్రటరీగా వేసుకోండి" అంటూ ఓ సలహా ఇచ్చింది.

నవీనమూర్తికి కోపం వచ్చింది. బలవంతంగా అణుచుకున్నాడు.

"లాభం లేదు. ఆ క్వాలిఫికేషన్ వున్న మగవాళ్లు ఎవరూ లేరు.

నవీనమూర్తి తనతో అబద్ధం చెప్తున్నాడని అనుకుంది ఇంద్రాణి. ఆ మాటే అంది.

"నా ఆఫీసు గొడవలు నీకు అనవసరం" అన్నాడు చిరాగ్గా.

"నాతో ఫోనులో మాట్లాడేంత తీరిక లేకుండా ఏం చేస్తున్నారు? ఇంకో ఆడదాన్ని ఆఫీసుపని వంకపెట్టి పిలిపించుకుని సరసాలు ఆడుతున్నారా... లేక ఆ సెక్రటరీతోనే వ్యవహారం సాగిస్తున్నారా?

నవీనమూర్తికి చాలా కోపం వచ్చింది. గట్టిగా అరిచాడు.

"నోర్ముయ్... మేం ఆఫీసుకి వెళ్తున్నది పనిచెయ్యడాన్కి... అక్కడ సరసాలు ఆడేందుకు టైమువుండదు."

"ఆహా... టైము వుండదు కనుక కానీ లేకపోతే ఆడేవాళ్లన్నమాట..." ఈసడింపుగా అంది ఇంద్రాణి.

ఒంటికి కారం పూసుకున్నట్లు అయ్యింది నవీనమూర్తికి. గట్టిగా అరిచాడు.

ఇంద్రాణి విసవిసా లోపలకు వెళ్లిపోయింది.

నవీనమూర్తి పాంటు మార్చుకుంటూ జేబులో వున్న సామాను బయటపెట్టాడు. అందులో 555 సిగరెట్ ప్యాకట్ వుంది. దాన్ని చూసింది ఇంద్రాణి. మళ్లీ మొదలయ్యింది గొడవ.

"సిగరట్ తాగే అలవాటు లేదన్నారు కదా... ఇదేమిటి... మీరు రోజురోజుకూ పాడైపోతున్నారు" అంది.

ఆ వచ్చిన డైరెక్టరుగారు సిగరెట్ తాగిన ఆయన పేకెట్‌ను నవీనమూర్తి టేబుల్‌మీద మర్చిపోయి వెళ్లిపోయాడు. అందులో ఇంకా తొమ్మిది సిగరట్లు వుండటంతో దాన్ని తిరిగి డైరెక్టరుగారికి ఇయ్యాలన్న ఉద్దేశ్యంతో జేబులో పెట్టుకున్నాడు నవీనమూర్తి. ఆ డైరెక్టరుగారిని ఇప్పుడు గెస్టుహౌస్‌లో కలుసుకోవాలి నవీనమూర్తి. అప్పుడు ఆయనకు అందవెయ్యడం కోసం జేబులో వుంచుకున్న ప్యాకెట్ ఇంద్రాణి చూసింది.

"ఏమిటి ఆలోచిస్తున్నారు. ఇందుకోసం ఏ వంక పెడితే బాగుంటుందా అనా..." అంది.

కోపంతో చిర్రెత్తుకు వచ్చింది నవీనమూర్తికి. ఆమెకు ఎందుకంత అనుమానం? తన మంచితనం ఆమె ఎందుకు అర్థం చేసుకోలేకపోతోంది? తను ఏ తప్పు చెయ్యలేదని ప్రతీసారీ ఆమెకు సంజాయిషీ ఇచ్చుకోవడం అవమానకరంగానే కాక ఇబ్బందిగా కూడా వుంటోంది. అందుకే ఆమెతో మాట్లాడదల్చుకోలేదు. మౌనంగా వెళ్లి స్నానంచేసి బట్టలు మార్చుకుని గెస్ట్‌హౌస్‌కి వెళ్లిపోయాడు.

ఆ మర్నాడు ఇంద్రాణి అనుమానంలో ఆజ్యంతోడయినట్లు మరో సంఘటన జరిగింది.

ఆ సాయంత్రం ఇంద్రాణి తన స్నేహితురాలితో కల్సిమార్కెట్‌కు వెళ్లింది. ఆమె ఫుట్‌పాత్ మీద నిలబడి వుండగా రోడ్డుకి అవలతల ఒక బార్‌లోంచి బయటకు వస్తూ నవీనమూర్తి కన్పించాడు. ఇంద్రాణి కళ్లలో నిప్పులు కురిశాయి.

'భగవాన్లు అన్నీ అబద్దాలు చెప్పాడు. భర్తకులేని దురలవాట్లు లేవు. ఇప్పుడు బార్లో చిత్తుగా తాగి వస్తున్నాడు అనుకుంది. అందుకే అక్కడ్నుంచి విసవిసా నడుచుకుంటూ ఇల్లు చేరింది స్నేహితురాలు ఇంకా ఏవేవో కొనాలని చెప్తున్నా వినకుండా.

ఒక గంట తర్వాత వచ్చాడు నవీనమూర్తి.

"ఒకసారి నోరు తెరవండి" అంది.

ఆశ్చర్యంతో నోరు తెరిచాడు నవీనమూర్తి. మన్ను తిన్న కృష్ణుడుని నోరు తెరవమంటుంది యశోద. అది గుర్తువచ్చింది అతనికి.

నోటి దగ్గర ముక్కుపెట్టి వాసనవస్తోందేమో చూసింది ఇంద్రాణి. అబ్బే... ఏంలేదు.

"ఏమిటి గొడవ... నేను మన్ను తిన్నాననా?" అడిగేడు.

"కాదు. మందు కొట్టారని.... మీరు ఈ రోజు 'బార్'కి వెళ్ళారు కదూ...."

ఆశ్చర్యపోయాడు నవీనమూర్తి.

"వెళ్లాను" అన్నాడు అబద్ధం చెప్పకుండా.

"ఏం తాగారు?" మళ్లీ అడిగింది.

"లిమ్కా" అన్నాడు అబద్ధం చెప్పకుండా.

నమ్మలేనట్లుగా తల అడ్డంగా తిప్పింది ఇంద్రాణి.

ఆ బార్ నిజానికి భగవాన్లు స్నేహితుడిది. ఆ బార్లోనే వారానికి రెండు సార్లు భగవాన్లు మందు కొడుతూ వుంటాడు. భగవాన్లు ఆ రోజు నవీనమూర్తి దగ్గరకు వచ్చాడు. ఒక ప్యాకట్ ఏదో ఇచ్చి ఇది ఫలానా బార్‌లో ఇచ్చెయ్యి. చాలా అర్జంటు. నేను మరో గంటలో ఏలూరు వెళ్తున్నాను. రెండురోజుల దాకా రాను. మీ ఇంటి దార్లోనే వుంది కనుక సాయంత్రం ఇంటికి వెళ్లేటప్పుడు ఇచ్చిపో. ప్లీజ్... అంటూ బ్రతిమాలేడు. అది ఇయ్యడానికే అతను బార్లోకి వెళ్లాడు. భగవాన్లు స్నేహితుడు ఆ ప్యాకెట్ అందుకుని సంతోషించి ఒక 'లిమ్కా' ఆఫర్ చేశాడు. అది తాగి బయటకు వచ్చాడు. ఆ విషయం చెప్పాడు వివరంగా భార్యతో.

"నీకు నా మీద నమ్మకం లేకపోతే భగవాన్లుని అడుగు. రెండు రోజుల్లో వచ్చేస్తాడు."

"పిల్లికి ఎలుక సాక్ష్యం అంటారు. ఇద్దరు కల్సి ఏ విస్కీయో తాగివుంటారు. వాడు మాత్రం ఎందుకు నిజం చెప్తాడు? ఇద్దరూ తోడుదొంగలే..." అంది మూతి వంకరగా తిప్పి.

"మరీ ఎక్కువగా మూతి తిప్పకు. వంకర అయిపోగలదు. ఈ ప్రపంచంలో నువ్వు ఎవర్నీ నమ్మవు. నిన్ను బాగు చెయ్యడం ఆ భగవంతుడితరం కూడా కాదు" అన్నాడు నవీన్‌మూర్తి ఒళ్లుమండి పోతుండగా.

"ఆ... అసలు ఆ భగవంతుడు వుంటే కదా..." అంది.

'ఖర్మరా నాయనా... అనుమానంతో భగవంతుడి ఉనికిని కూడా నమ్మటం లేదు" అనుకున్నాడు మనసులో.

నాటకాలు



"నేను ముందుగా చెప్తే విన్నావా?" అన్నాడు భగవాన్లు.

వాడు ఏలూరు వెళ్లాడు కదా... వాడు ఎక్కట్నుంచి మాట్లాడుతున్నాడు.

అబ్బే... అది భ్రమ... కేవలం నవీనమూర్తికి అలా అన్పించింది. అంతే.

"నా నోట్లోంచి వాసన రావటం లేదు కదా... నేను తాగలేదని ఒప్పుకున్నట్లేనా?" అడిగేడు నవీనమూర్తి.

"ఏమో... ఈ మధ్య కొత్తగా వాసనవెయ్యని డ్రింకులు ఏమైనా వచ్చాయేమో... నాకు భయపడి మీరు అదే తాగారేమో...

చిన్నగా నిట్టూర్చాడు నవీనమూర్తి. ఆమె మరొక వంద జన్మలు ఎత్తినా మారదని అనుకున్నాడు.

"నీతో వాదించి ప్రయోజనం వుండదులే... వెళ్లి కాఫీ తెచ్చిపెట్టు." అన్నాడు నవీనమూర్తి.

మూతి ముడుకుకుంటూ వెళ్లిపోయింది ఇంద్రాణి లోపలికి.

నవీనమూర్తికి ఒక వారం రోజులపాటు బెంగుళూరు వెళ్ళాల్సిన పని పడింది.

ఇంద్రాణిని అడిగితే రానంది. ఆ వారంరోజులూ పుట్టింటికి వెళ్తానంది.

ఆ సమయంలో అక్కడే ఉన్న భగవాన్లు అన్నాడు.

"ఆమెను నేను పెద్దమ్మ దగ్గర దింపుతానులే . నువ్వు వెళ్లు."

సరేనన్నాడు నవీనమూర్తి.

"మంచి టైములో వెళ్తున్నావురా బెంగుళూరు..." అన్నాడు భగవాన్లు.

"ఏం?"

"ఎందుకేమిటి... ఇప్పుడు గుర్రపు రేసుల సీజను అక్కడ..."

ఆ మాటలు విన్న ఇంద్రాణి ఉరిమిచూసింది.

"ఓహో.... అయితే ఈ అలవాటు కూడా వుందన్నమాట..."

నవీనమూర్తి ఆశ్చర్యపోయాడు. ఈ భగవాన్లు నోటికి వచ్చినట్లు ఏదోవాగాడు. అదే నిజం అనుకుంటోంది ఇంద్రాణి.

'ఆ అలవాడు నాకు లేదు కదరా భాయ్...' అని అనాలని అనుకుంటుండగానే ఇంద్రాణి ఈ అడగడం... అందుకే ఏం మాట్లాడలేదు నవీనమూర్తి.

బెంగుళూరు వెళ్లిపోయాడు నవీనమూర్తి. సరిగ్గా అతను తిరిగి వచ్చే రోజున అతని సూట్ కేస్ ఎవరో దొంగిలించేరు. రెండు వేల హార్డ్ క్యాష్ వుంది అందులో. పోలీసు రిపోర్టు ఇచ్చి హైదరాబాద్ వచ్చేశాడు. ఆ మర్నాడు ఇంద్రాణి కూడా వచ్చేసింది పుట్టింటి నుంచి.

డబ్బు పోయిందని తెలుసుకున్న ఇంద్రాణి కదనరంగంలో రుద్రమదేవిలా మారింది.

"నాకు తెలుసు. ఆ డబ్బు రేసుల్లో పోగొట్టుకున్నారు. నా నోటికి జడిసి ఇలా దొంగ తనం జరిగిందని అబద్ధం చెప్తున్నారు. మీకు రేసులంటే ప్రాణం. ఈ టూరు కూడా మీరు కావాలని వేయించుకొని వుంటారు. మీ వన్నీ పాడు బుద్ధులే..." అంది.

నవీనమూర్తి శాంతంగానే అన్నాడు—

"రేసుల కోసం అంతదూరం వెళ్లడం ఎందుకు? ఇక్కడా జరుగుతాయి కదా..."

"ఏమో... నాకు భయపడి...." ఇంకా ఇంద్రాణి మాటలు పూర్తికాలేదు. దాంతో నవీనమూర్తిలో కోపం కట్టలు తెంచుకుని వచ్చింది.

"నోర్మూయ్... నువ్వేదో గొప్పదాన్నను కుంటు న్నావా... మాటికి ముందు నేనేదో నీకు భయపడుతున్నానని గొప్పగా అంటున్నావు... నిన్ను చూసి నేను ఎందుకు భయపడాలి? నువ్వేమైనా పులివా లేక సింహానివా... లేక నువ్వు నా పై అధికారివా.... పోనీ పోనీ అని చూస్తుంటే నీ విషయం శృతిమించి రాగాన పడుతోంది... నాకు చెడ్డ అలవాట్లు వున్నాయంటావు కదూ.... అవును... వున్నాయి... ఏం చేస్తావు... ఏం చెయ్యగలవు.... నేను సంపాదించుకుంటున్న డబ్బు నా ఇష్టం వచ్చినట్లు ఖర్చుపెట్టుకుంటాను. తెల్సిందా?...

నవీనమూర్తిని అంత కోపంలో ఎన్నడూ చూసి వుండని కారణంగా ఆ సమయంలో అక్కడే వున్న భగవాన్లు కల్పించుకున్నాడు.

"ఒరేయ్.... శాంతించరా..."

ఇంద్రాణి కోపం అంతా ఇటు భగవాన్లు మీద మళ్లింది.

"చేసిందంతా చేసి ఇప్పుడు నా మీద గొప్పగా జాలి చూపిస్తున్నావుట్రా... వెళ్లు" అంది.

ఆశ్చర్యపోయాడు భగవాన్లు.



వయసు

"నీ వయసు ఎంత బాబూ?"
ఓ ముసలాయన అడిగాడు రేవంత్‌ను కిక్కిరిసిన సిటీబస్‌లో.
"ఎందుకు సార్?"
"ఏంలేదు — నీకింకా నీ కాళ్ళమీద నిలబడడం చేతకాలేదేమిటూ అని!"
వెంటనే అప్పటిదాకా ఆయన కాలుమీద ఉన్న తన కాలుని తీసివేశాడు రేవంత్.

—జోకర్ (హైద్రాబాద్)

"నేను ఏం చేశాను చెల్లెమ్మా?" అన్నాడు అమాయకంగా.

"ఇంతకంటే ఏం చెయ్యాలిరా అన్నయ్యా... అన్ని దుర్గుణాలూ వున్న మనిషిని ఎంతో మంచి వాడంటూ అబద్ధాలు చెప్పావు. అందువల్లే నేను ఈ గుదిబండను కట్టుకోవాల్సి వచ్చింది. అమ్మాయిలతో వ్యవహారాలు, సిగరెట్, తాగుడు, రేసులు... ఆహాహా... గొప్ప సంబంధం సిఫార్సు చేశావు.... బోడి సంబంధం..." తనేం మాట్లడుతోందో తెలియనంత ఆవేశంగా మాట్లడుతోంది ఇంద్రాణి.

"బోడి సంబంధం అనగానే నవీనమూర్తి గుండెల్లో ముల్లు గుచ్చుకుంది. నిజమే... అది ఏ మగవాడూ కూడా సహించలేని అవమానం. పైగా 'దొంగ' కాని వాడిని 'దొంగ' అంటే చాలా పౌరుషం పుట్టుకు వస్తుంది. మగాడి ఆత్మాభిమానాన్ని దెబ్బ తీసేవిధంగా ఆమె ఆ రకంగా మాట్లాడంతో ఆవేశంతో ఊగిపోయాడు. ఆ ఆవేశంలో ఏం చేస్తున్నాడో కూడా తెలియలేదు. అందుకే చెయ్యి ఎత్తి బలంగా ఆమె చెంప మీద కొట్టాడు.

ఊహించని పరిణామానికి మాన్పడిపోయింది ఇంద్రాణి.

"హు... ఆఖరికి ఇందుకు కూడా సిద్ధం అయిపోయారన్నమాట... ఆడదాన్ని కొట్టడాన్కి మీకు సిగ్గులేదు?" అంది గుడ్లనీరు కక్కుకుంటూ.

"నోర్మూయ్... లేకపోతే మరో దెబ్బ పడుతుంది" అన్నాడు తను కూడా తక్కువ తినలేదన్నట్లు. విసరిసా నడుచుకుంటూ లోపలకు వెళ్లిపోయింది ఇంద్రాణి.

భగవాన్లు పరిస్థితి ఇరకాటంలో పడింది.

నవీనమూర్తిని అక్కడ నుంచి తీసుకువెళ్తే కానీ పరిస్థితి చక్కబడదనుకున్నాడు.

"ఒరేయ్... పద... కాస్సేపు అలా బయట తిరిగివద్దాం."

ఇద్దరూ బయటకు వచ్చేశారు. పార్కుకి

లెక్కలు





డాక్టర్

“డాక్టర్ని కావాలని ఉంది. అందుకే బయాలజీ, కెమిస్ట్రీ, లెక్కలు బాగా చదువుతున్నాను!” తాతతో అంది వందన.

“కెమిస్ట్రీ, బయాలజీ అంటే అర్థం ఉందికానీ, లెక్కలు ఎందుకమ్మా డాక్టర్ కావడానికి?”

“సరిగ్గా బిల్స్ తయారు చేయడానికి కావాలి కదా తాతయ్యా!” తడుముకోకుండా బదులిచ్చింది వందన.

—జోకర్ (హైదరాబాద్)

వెళ్లికూర్చున్నారు.

పార్కులో చల్లగాలి వీస్తోంది కానీ అది నవీనమూర్తి ఆవేశాన్ని తగ్గించలేకపోతోంది. ఇంద్రాణి ఎంత అనుమానం మనిషి! జరిగిన సంఘటనలకు ఒక కొత్తరూపు సృష్టించి కొత్త కొత్త అనుమానాలు పెంచుకుంది. నిజానికి తనలో ఏ ఒక్క దుర్గుణమూలేదు. ఆఫీసరుగా పనిచేస్తున్నప్పుడు ఆఫీసులోని ఆడవాళ్లతో మాట్లాడకుండా ఎలా వుండగలడు? అంతదానికే తనను స్త్రీలోలుడుగా భావించింది. గుడికి వెళ్లిన వాళ్లందరూ పుణ్యాత్ములు కానట్లే బార్ మెట్లు ఎక్కినవాళ్లందరూ తాగుబోతులూ కారు. ఆమె ఆ విషయం గ్రహించలేకపోయింది. బెంగుళూరులో నిజంగా దొంగతనం జరిగినా నమ్మకుండా ఆ సొమ్ము తను రేసుల్లో పోగొట్టుకున్నట్లు భావించింది.

ఆమె మనిషి కాదు. అనుమానపు రాక్షసి.

ఆమె మీద చెయ్యిచేసుకున్నందుకు మాత్రం బాధపడ్డాడు.

‘ఛ... నేను మరీ ఆవేశపడిపోయాను’ అనుకున్నాడు.

“ఏమిటి... ఇంకా ఆమె గురించే ఆలోచిస్తున్నావా?” అడిగేడు భగవాన్లు.

“ఆమె మరీ ఇంత ఘోరమైన ఆడది అని నేను అనుకోలేదు. ఆ రోజు నువ్వు చెప్పినమాటలు విని వుండాల్సింది. ఆమె తళుకు బెళుకులు చూసి మోసపోయాను” అన్నాడు నవీనమూర్తి పశ్చాత్తాపంగా.

“జరిగిపోయిన దానిగురించి చింతించడంలో అర్థం లేదు. మీరు ఇద్దరూ జీవితాంతం కలిసి జీవించవల్సిందే. అందుకు ఏదైనా ఉపాయం ఆలోచించాలి అన్నాడు భగవాన్లు.

నవీనమూర్తి ఆలోచించేడు.

ఆమె ప్రవర్తన గురించి వాళ్ల అమ్మగారికి చెప్తే?... ఆమె కూతుర్ని కొంచెం దారిలో పెడుతుందేమో ?” అన్నాడు నవీనమూర్తి.

వెర్రి వాడిని చూసి నవ్వినట్లు నవ్వేడు భగవాన్లు.

“ఒక దొంగను గురించి మరొక దొంగకు రిపోర్టు ఇస్తావా?” అన్నాడు భగవాన్లు.

“అంటే?”

“ఏముంది... ఇంద్రాణిని ఒక రకంగా చెప్పాలంటే అలా తయారుచేసింది మా పెద్దమ్మే. మా పెదనాన్నకు లేని దురలవాటు లేదు. వేశ్యలదగ్గరకు వెళ్లేవాడు. తాగేవాడు. పేకాట ఆడేవాడు. కానీ అలాంటి పనులు ఏమీ చెయ్యటంలేదని అడ్డంగా అబద్ధం ఆడేసి శ్రీరామచంద్రుడిలాగా ఫోజులు కొట్టేవాడు. సాని దగ్గరకు వెళ్తున్నా గుళ్లోకి వెళ్తున్నంతగా నమ్మించేశాడు. ఆయన ప్రభావం వల్లనే మా పెద్దమ్మ మగాళ్లను నమ్మటం మానేసింది. అవే సిద్ధాంతాలు నూరిపోస్తూ ఇంద్రాణిని పెంచింది. ఆ తల్లీ కూతుళ్ళ ప్రవర్తన విషయంలో ఒక్కటే. కానైతే ఇంద్రాణి మరీ మూర్ఖంగా ప్రవర్తిస్తూ రాముడు లాంటి నిన్ను రావణుడివి అనుకుంటోంది.”

చెప్పడం ఆపి జేబులోంచి సిగరెట్ ప్యాకట్ తీశాడు భగవాన్లు. ఒకటి వెలిగించుకున్నాడు. నవీనమూర్తి తనకూ ఒక సిగరెట్ ఇయ్యమన్నాడు.

ఆశ్చర్యంగా చూస్తూ—

“ఎందుకు?” అన్నాడు భగవాన్లు.

గౌరవంగా ఒక సిగరెట్ తీసుకుని వెలిగించుకుని—

“ఇందుకు..” అన్నాడు నవీనమూర్తి.

మాటలు రాక బొమ్మలా నవీనమూర్తి వంక చూశాడు భగవాన్లు.

రెండు, మూడు దమ్ములు కొట్టేకా సిగరెట్ చాలా బాగుందన్పించింది నవీనమూర్తికి.

‘అరె... సిగరెట్ లో ఇంత ఆనందం వుంటే ఇన్నాళ్లా దీనికి ఎందుకు దూరం అయ్యానబ్బా...’ అనుకున్నాడు నవీనమూర్తి.

“నాకు ఒకటి తోస్తోంది... నువ్వు మంచివాడవని నేను ఉత్తరంలో రాసినందువల్ల ఆమె నిన్ను పెళ్లి చేసుకుంది. కానీ ఆమెలో ఏమూలో మగవాళ్ళందరూ అబద్ధాలకోరులనీ, వ్యసనపరులనీ ఒక భావం నిద్రాణమైవుంది. సిగరెట్ పెట్టె నీ జేబులో కన్పించడం, నువ్వు బార్ లోంచి రావడం, బెంగుళూరులో డబ్బు పోగొట్టుకోవడం... ఇవన్నీ ఆమెలో నిద్రపోతున్న అనుమానాన్ని తట్టిలేపాయి. నిన్ను నిలదీసి అడిగితే నువ్వు చెప్పిన జవాబులన్నీ అబద్ధాలే అనుకుంది. అందుకే మరింత వికారు పడిపోయింది. పిచ్చి పట్టినట్లు ప్రవర్తిస్తోంది. ఆమెలో ఆ మానసిక సంఘర్షణ పోవాలంటే నువ్వు అబద్ధం చెప్తున్నావన్న అనుమానం దూరం కావాలి. అందుకని నాకు ఒకేదారి కనపడుతోంది. నీకు నిజంగా ఆ దురలవాట్లు అన్నీ వున్నాయని ఆమె ముందు ఒప్పేసుకో. ఆ తర్వాత ఆమె మాటికీ మాటికీ నిన్ను హింసించదు. తన ఖర్మ ఇంతే అని సరిపెట్టుకుంటుంది. నీకు రోజూ రోజూ ఆ పోరు వుండదు...”

ఏదో పెద్ద రీసెర్చి చేసిన వాడిలా భగవాన్లు అన్నాడు.

భగవాన్లు మాటలన్నీ శ్రద్ధగా విన్నాడు నవీనమూర్తి.

“మరో సిగరెట్ ఇయ్యి” అన్నాడు నవీనమూర్తి.

తెల్లమొహం వేస్తూనే సిగరెట్ ఇచ్చాడు భగవాన్లు.

“నాకూ అలాగే అన్పిస్తోంది. ఆమెను తృప్తి పరిచేదారి అదొక్కటే. ఆ దారిలోనే నడుస్తాను” అన్నాడు సిగరెట్ వెలిగించుకుంటూ నవీనమూర్తి.

“సరే... నువ్వు ఇంటికి వెళ్ళు... నేనూ వెళ్తాను” అంటూ లేచాడు భగవాన్లు.

“ఎక్కడికి వెళ్తావు?”

“నీకు తెలియనిది ఏముంది... వారానికి కనీసం మూడుసార్లు బార్లో చిత్తుగా తాగడం నాకు అలవాటు కదా... అక్కడికే...”

“అయితే నన్నూ తీసుకెళ్ళు.”

భగవాన్లు ముఖంలో పెద్ద క్వశ్చన్ మార్క్!

“మాటి మాటికీ అలా మాడ్డం మొదలు పెడితే తంతాను. నేను చెప్పింది అర్థం కాలేదా... నీతోపాటు నన్నూ బార్ కి తీసుకు వెళ్ళమన్నాను...” అన్నాడు నవీనమూర్తి చిన్నగా కోప్పడుతూ— భాగవాన్లు మరి మాట్లాడదల్చుకోలేదు.

ఇద్దరూ బార్లో దాదాపు గంటసేపు గడిపారు.

“చెడు భావం మనసులో వున్నందువల్ల ఆమెకు అందరూ చెడ్డగానే కనపడుతున్నారు. రంగుటద్దాల్లోంచి

సూపర్ హిట్
అను దిక్కుమాలిన కథ
?
వివరాలకు
ఎదురు చూడాల్సిందే



## ప్రపంచ రికార్డు

ప్రపంచ క్రీడా ఛాంపియన్ హాస్పిటల్ లో జ్వరంతో చేరాడు.

జ్వరం థర్మామీటర్ తో చూసిన నర్స్ "103 డిగ్రీలు అంది!"

"ప్రపంచ రికార్డు ఎంత సిస్టర్" తన ధోరణిలో అడిగాడా ఛాంపియన్.

—జోకర్ (హైదరాబాద్)

చూస్తోంది ఆమె'' అన్నాడు భగవాన్లు.

అతని మాటలు పట్టించుకోలేదు నవీనమూర్తి. విస్కీగ్లాసు ఖాళీ చెయ్యడంలో బిజీగా వున్నాడు మరి!

ఆ రాత్రి పదిన్నర అవుతుండగా ఇల్లుచేరాడు నవీనమూర్తి— మత్తుకళ్లతో, తూలుతున్న నడకతో, చేతిలో వెలుగుతున్న సిగరెట్‌తో— అదిరిపడింది ఇంద్రాణి. కలగంటున్నట్లుగా అన్పించింది ఆమెకు.

"ఇంద్రాణీ... రెండు విషయాలకు నువ్వు నన్ను క్షమించాలి..." అన్నాడు నవీనమూర్తి.

ఆమె మాట్లాడలేదు. భర్తవంక ఆశ్చర్యంగా చూస్తోంది.

"నిన్ను కొట్టాను. పశువులా ప్రవర్తించాను. అందుకే క్షమించు..."

ఇంద్రాణి గుండెలు ఎగిరెగిరి పడుతున్నాయి. అయినా ఆమె నోరు విప్పలేదు.

"ఇంక రెండో విషయం ఏమిటంటే... ఇన్నాళ్లుగా నీతో అబద్ధం ఆడేను. నువ్వు అమాయకురాలవనీ, చెప్పినదంతా నమ్మేస్తావనీ భ్రమపడి నిన్ను మాయచెయ్యడానికి ప్రయత్నిస్తూ నీ ముందు గుణవంతుడిలా ఫోజుకొట్టేను. కానీ... కానీ... నువ్వు దేవాంతకురాలివి. కోడిగుడ్డు నుంచి ఈకల పీకే రకానివి. నీ అనన్య సామాన్యమైన తెలివితేటల ముందు నా నాటకాలు సాగలేదు. నేను ఓడిపోయాడు. అందుకే ఈ రోజు దాపరికం లేకుండా నిజం చెప్తున్నాను. నా ఈ అలవాట్లు నేను మానుకోలేను కనుక నా దారిన నన్ను పోనీ...

నీతో ఇంతకాలం అబద్ధాలు చెప్పాను కనుక నన్ను క్షమించు..."

ఇంద్రాణి ముఖంలో సంతోషం కొట్టొచ్చినట్లు కన్పడింది. తన తెలివితేటలమీద మరోసారి నమ్మకం కుదిరింది ఆమెకు. దొంగను పట్టుకున్న పోలీసులా, హంతకుడి ఆ మాకీ తెలుసుకో గల్గిన డిటెక్టివ్‌లా గర్వపడిపోయింది.

భర్త వెడిపోతున్నాడన్న విచారం కంటే తన అనుమానం నిజం అయిందన్న సంతోషం ఆమెకు ఎక్కువగా కల్గింది.

ఆ మర్నాటినుంచీ ఇంట్లో ఇంద్రాణి తాలూకు పోరులేదు. ఆమె అనుమానించే విషయం ఏంలేదు.

నవీనమూర్తికి గొప్ప రిలీఫ్‌గా వుంది.

అతను ఈ మధ్య రెగ్యులర్‌గా తాగుతున్నాడు.... సిగరెట్లు కాలుస్తున్నాడు... కొత్తగా పేకాట నేర్చుకున్నాడు. మలక్‌పేట రేసులకి వెళ్తున్నాడు...

"బ్రదర్... నన్నుమించి పోయావు... కొంచెం కంట్రోల్ చెయ్యి" అన్నాడు భగవాన్లు.

"వద్దురా... ఇవన్నీ నాకు బాగా నచ్చాయి. ఇంతకాలం అనవసరంగా వీటికి దూరం అయ్యానే అన్న బాధ కల్గుతోంది. వీటికి దూరమై ఆ బాధ మరింత పెంచుకోలేదు" అన్నాడు నవీనమూర్తి మరో పెగ్ బిగిస్తూ.

కొత్త అలవాట్లతో ఆనందంగా వున్నాడు నవీనమూర్తి.

భర్త చెప్తున్న అబద్ధాలు రుజువు చెయ్యగలిగావనీ, ఆ భర్త తన ఓటమి అంగీకరించాడనీ, గెలుపు తనదే అయిందనీ ఆనందంగా వుంటోంది ఇంద్రాణి.

శుభం... మొత్తానికి ఆ భార్యాభర్తలు ఇద్దరూ ఆనందంగానే వున్నారు.

అందుకే వాళ్లది ఆనందమయమైన సంసారం! *


సకుటుంబంగా చదువుకోడానికి
చక్కని కాలక్షేపానికి
ఆంధ్రభూమి
సచిత్ర మాస పత్రిక
ఆంధ్రభూమి మాస పత్రిక
చదవడం మీ ఉత్తమాభిరుచికి
నిదర్శనం

విడుదలయ్యాయి...
వంశీకృష్ణ వారి సరికొత్త నవలలు!
హాస్యానికి భాష్యకారుడు
తెలుగులో మేటి ఇతర రచయిత
ప్రియుని హాస్యం, సస్పెన్స్ మిళితమైన
యర్రంశెట్టి శాయి
డెత్ సెల్
రూ. 25/-
యర్రంశెట్టి శాయి
హనీమూన్
(ద్వితీయ ముద్రణ)
రూ. 17/-
యర్రంశెట్టి శాయి
కార్నర్ సీట్
రూ. 20/-
వసుంధర
కోమలి పిలుపు -రూ. 18/-
వింజమూరి విజయశాంభవి
గోల్డెన్ స్టాచ్యూస్ (అ.ప.స. తరవా డైరెక్ట్ నవల) రూ. 18/-
నేడే అడ్వాన్సుతోపాటు ఆర్డరు పంపండి.
శ్రీవంశీకృష్ణ పబ్లికేషన్స్
గాంధీనగర్,
విజయవాడ-3
ఫోన్: 74331